కేటీఆర్‌తోనే రంగనాయక సాగర్ నీళ్లొచ్చినయ్

- రామచంద్రపూర్ రైతులు
- కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

బానప్ప చెరువు ప్రాంతంలో కేసీఆర్, కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న రామచంద్రపూర్ రైతులు

సిరిసిల్ల రూరల్, మార్చి 16 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతోనే రంగనాయక సాగర్ నుంచి నీళ్లు వచ్చాయని తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్ రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం దాచారం గ్రామ శివారులో గల బానప్ప చెరువు వద్ద కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు రామచంద్రాపూర్, దాచారం రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్చి 2వ తేదీన ఎమ్మెల్యే కేటీఆర్ జిల్లెల్ల గ్రామానికి వచ్చినపుడు రైతులు అందరూ కలిసి రంగనాయక సాగర్ నుంచి జక్కపూర్ కాల్వ నుంచి బానప్ప చెరువులోకి నీళ్లు కావాలనీ అడుగగానే వెంటనే స్పందించి ఎఈకి ఫోన్ చేసి చెప్పారన్నారు. దీనిలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు కృషి చాలా ఉందనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పొన్నాల చక్రపాణి, ప్రభాకర్ దాచారం, యాదగిరి, బత్తులమహేశ్ గడ్డం మధుసూదన్ రెడ్డి, సందీప్ రెడ్డి, బాలయ్య, బలమల్లు, పొన్నాల సురేశ్, మల్లయ్య, బర్ల రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చేదాకా పోరాడుతాం

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లన్న
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

చందుర్తి మార్చ్ 16 : ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా పోరాడుతూనే ఉంటామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లన్న అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం గాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉండి ప్రతిపక్ష పార్టీ నాయకుల దిష్టిబొమ్మలు దహనం చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లదన్నారు. సాగునీరు అందక చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్న రైతుల హరిగోస పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఏనుగుల శ్రీనివాస్, డప్పుల అశోక్ మాజీ మాజీ వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, పెగ్గర్ల రమేశ్ రావు, మాదాసు ప్రసాద్ మాజీ సర్పంచులు దుమ్మ అంజయ్య, కొమ్ము రమేశ్, నాయకులు ఎండీ ఇస్మాయిల్, పులి మనోహర్, వెంకటేశం, వంశి, పరుశురాం, రాజు, అశోక్, జీవన్, శ్రావణ్, సమీర్, రాకేశ్ తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: పోలీస్ హెడ్ క్వార్టర్‌లో బీఆర్ఎస్ నాయకులతో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల రూరల్: మాట్ల మధును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బీఆర్ఎస్ సీనియర్ నేత మధు అరెస్ట్

- బహిరంగ చర్చ నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- ఇవి కక్ష్యసాధింపు చర్యలేనంటూ మండిపాటు

సిరిసిల్ల టౌన్: అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సిరిసిల్ల రూరల్, మార్చి 16: బీఆర్ఎస్ సీనియర్ నేత, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధును ఆదివారం ఉదయం తంగళ్లపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ 2013 సర్పంచ్ ఎన్నికల్లో మాట్ల మధుకు రూ.40వేలు ఎన్నికల ఖర్చుకు ఇచ్చాడని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోనీ) ఆరోపించడంతో, మాట్ల మధు దీటుగా స్పందించి బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరాడు. ఈ విషయంపై పది రోజుల నుంచి వరుస ప్రెస్‌మీట్‌లతో పొలిటికల్ హిట్ పెరిగింది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం తంగళ్లపల్లి పోలీసులు జిల్లెల్లకు చేరుకొని మాట్ల మధును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. పార్టీ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్నతోపాటు నేతలు భారీగా తంగళ్లపల్లి స్టేషన్‌కు చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి కాంగ్రెస్ సర్కారు కక్ష్యసాధింపు చర్యలేనంటూ మండిపడ్డారు. ధైర్యముంటే మధుపై ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేశారు.

బహిరంగ చర్చకొస్తే అరెస్టులేంది?

సిరిసిల్ల టౌన్, మార్చి 16: కాంగ్రెస్ నాయకుల సవాల్‌ను స్వీకరించి.. బహిరంగ చర్చకు వస్తే పోలీసులు అరెస్టు చేయడమేంటని బీఆర్ఎస్ తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత మాట్ల మధు ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ వద్ద డబ్బులు తీసుకున్నాడని.. ఈ విషయంపై బహిరంగ చర్చకు రావాలన్న కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. దీంతో ఆదివారం తంగళ్లపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న విలేకరులతో మాట్లాడారు. బహిరంగ చర్చకు రావాలన్న కాంగ్రెస్ నేతల పిలుపుతో తమ పార్టీ నాయకులు అంబేద్కర్ చౌక్ వద్దకు వచ్చారని తెలిపారు. పోలీసులు కాంగ్రెస్ నేతలను వదిలేసి తమను అదుపులోకి తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. కక్ష్యసాధింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాగా, హెడ్ క్వార్టర్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతలను జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, కోడి అంతయ్య, పడిగెల రాజు, ఆంకారపు రవీందర్, జక్కుల నాగరాజు, ప్రేమ్‌కుమార్, బండి జగన్, నవీన్‌రావు, కుంటయ్య, నవీన్ రెడ్డి, అమర్ రావు, భానుమూర్తి, కిష్టారెడ్డి, ముత్యంరెడ్డి, కుర్మ రాజయ్య, రమేశ్, ఆఫ్రాజ్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌వి డైవర్షన్ రాజకీయాలు

ముస్తాబాద్, మార్చి 16: కాంగ్రెస్ సర్కారు డైవర్షన్ రాజకీయాలు చేస్తూ, అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎన్నికల హామీలు అమలు చేతకాక.. ప్రశ్నించేవారిని కక్షపూరితంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుడు మాట్ల మధును సమాచారం లేకుండా ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. ఇక్కడ కో ఆప్షన్ మాజీ సభ్యుడు సర్వర్‌పాషా, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్, నాయకులు చెవుల మల్లేశం, గూడూరి భరత, అన్వర్, కోడె శ్రీనివాస్ జాహింగిర్, ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్ బి.గితె

రాజన్న ఆలయాన్ని పరిశీలించిన ఎస్పీ

వేములవాడ టౌన్, మార్చి 16 : నేడు సోమవారం వేములవాడ రాజన్న కల్యాణం సందర్భంగా ఆలయ అధికారులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన పనులను ఆదివారం జిల్లా ఎస్పీ మహేశ్ బి.గితె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యేలా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎస్పీ వెంట ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, పట్టణ సీఐ వీరప్రసాద్, ఈఈ రాజేశ్, ఏఈ రాంకిషన్ రావు, ఏఈవో జీ అశోక్ ఉన్నారు.

పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి

వరిపైరు చూపుతున్న రైతు సంఘం మండలాధ్యక్షుడు హరిశ్

వీర్నపల్లి, మార్చి16 : మల్కపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజీలో పైప్‌లైన్ పనులు పూర్తి చేసి, సాగు నీరందించాలని రైతు సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు మాచర్ల హరీశ్ డిమాండ్ చేశారు. మండలంలోని కంచర్లలో ఎండిన వరి పొలాలను పరిశీలించి, ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాంత రైతాంగానికి శాశ్వతంగా సాగు నీరు అందించేందుకు మల్కపేట రిజర్వాయర్ నిర్మాణానికి నాటి సీఎం కేసీఆర్ రూ.166 కోట్లు మంజూరు చేశారన్నారు. అధికారుల అలసత్వంతో పైప్‌లైన్ పనులు పూర్తి కాలేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 9వ ప్యాకేజీ పనులు చేస్తామని హామీ ఇచ్చి, ఇన్ని నెలలైనా ఎందుకు ప్రారంభించలేదని మండిపడ్డారు. కనీసం రైతులకు సాగు నీరు అందించలేని ఈ ప్రభుత్వం తీరుతో మండల రైతాంగం ఆగమైందతుందన్నారు. ఎండిన పొలాల వద్దకు రైతులు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో చోరీ

ఇల్లంతకుంట, మార్చి 16 : మండలంలోని రేపాక గ్రామ శివారులోని ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని, వచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు, గ్రామ గౌడ సంఘం నాయకులు ఆలయాన్ని పరిశీలించారు. ఆలయం తాళం కోసి హుండీని ఎత్తుకెళ్లారని గ్రామ గౌడ సంఘం సభ్యులు తెలిపారు.

కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిపేట, మార్చి 16 : మండల కేంద్రంలోని రైతు చర్చ మండలి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోలిపెల్లి భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాదు పద్మారెడ్డి, కోషాధికారిగా సందుపట్ల బాపురెడ్డి, రైటర్‌గా మద్దుల బాలకిషన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి రైతు చర్చ మండలి సభ్యులు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్‌ది అరాచక, అవినీతి పాలన

- రేవంత్ హయాంలో మరో శ్రీలంకలా తెలంగాణ
- దేశం పరువుతీసిన రాహుల్‌గాంధీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్
- ఆత్మీయ సమ్మేళనానికి హాజరు

మాట్లాడుతున్న మంత్రి బండి సంజయ్‌కుమార్

రాజన్న సిరిసిల్ల, మార్చి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది. 15 నెలల్లోనే రూ.లక్షన్నర కోట్ల అప్పులు చేసి ప్రజలపై భారం మోపుతోంది. మరో మూడేళ్లలో రూ.పది లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణను మరో శ్రీలంకలా మారుస్తుందంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ రేవంత్‌రెడ్డి సర్కారుపై మండిపడ్డారు. అన్ని కేంద్రమే ఇస్తే ఇక మీరెందుకు? తప్పుకోండి.. డబుల్ ఇంజిన్ సర్కారు తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపెడుతుందంటూ సవాల్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఖేల్ కతం అన్నారు. కులగణన పేరుతో ఆస్తి, పాస్తులు సేకరించి అర్బన్ నక్సల్స్ చేతిలో పెడితే ప్రజల ఆస్తులు భద్రంగా ఉంటాయా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. సిరిసిల్ల పట్టణంలోని మున్నూరుకాపు సంఘం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ యూరఫ్ వెళ్లి భారత దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని కోరి.. మన దేశం పరువు తీసిండంటూ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను అడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం పట్ల రేవంత్‌రెడ్డిపై బండి భగ్గుమన్నారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను అర్థం చేసుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టి బీజేపీని గెలిపించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు, పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, అల్లాడి రమేశ్, ఆడెపు రవీందర్, ఎర్రం మహేశ్, మ్యాన రాంప్రసాద్ పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకుడి మృతి

నాగరాజు(ఫైల్)

వేములవాడ టౌన్ , మార్చి 16 : వేములవాడ రాజన్న ఆలయ ఉప ప్రధానార్చకుడిగా విధులు నిర్వర్తిస్తున్న దుమాల నాగరాజు(61) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజ చేసి, ఇంటికి వెళ్తున్న క్రమంలో ఇంటి వద్ద ఒక్కసారిగా కిందపడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే దవాఖానకు తరలించేలోపే మృతి చెందాడు. నాగరాజు ఆలయంలో విధులు నిర్వర్తించే సమయంలో భక్తులతో మర్యాదగా ప్రవర్తించి, సౌమ్యుడిగా పేరుతెచ్చుకున్నారు. రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి బాధితుడి ఇంటికెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుండె పోటుతో వ్యవసాయ కూలీ..

ముస్తాబాద్, మార్చి 16 : మండలకేంద్రానికి చెందిన వ్యవసాయ కూలీ వరద రాజయ్య గుండె పోటుతో ఆదివారం మృతి చెందాడు. కాగా, రాజయ్య ఓ మైనార్టీ మహ్మద్ అక్రం ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. అయినా ఆయన సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించుకోండని తెలిపాడు. దీంతో రాజయ్య భార్య పద్మ భర్తను కొల్పోయి పుట్టెడు దుఖంలో కూడా తన ఇంటి యజమాని చూపిన కరుణకు రుణపడి ఉంటామని కన్నీళ్లు పెట్టుకుంది. స్థానికులు మృతదేహాన్ని కొందరు అద్దె ఇంట్లోకి తీసుకురావద్దని చెబుతున్న నేటి రోజుల్లో.. మైనార్టీ చూపిన చొరవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అనుకున్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం : ప్రభుత్వ విప్

రుద్రంగి, మార్చి 16 : నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండలకేంద్రంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 12 చెక్కులను నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, దువ్వక గంగాధర్, సూర యాదయ్య, ఎర్రం రాజలింగం, మహేష్, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలి

- తంగళ్లపల్లి బీఆర్ఎస్ నేతలు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

ఎస్ఐ రామ్మోహన్‌కు ఫిర్యాదు అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, నాయకులు

సిరిసిల్ల రూరల్, మార్చి 16 : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీలను దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం తంగళ్లపల్లిలో కాంగ్రెస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, జగదీశ్ రెడ్డి ఫ్లెక్సీని దగ్ధం చేయడంపై మండిపడ్డారు. పోలీస్‌స్టేషన్లో పార్టీ నేతలతో కలిసి ఎస్ఐ రామ్మోహన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ నాయకులైన కేసీఆర్, కేటీఆర్ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధంతో తమ, పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తిన్నాయని చెప్పారు. ప్రజాప్రతినిధుల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడంతో పాటు మనోభావాలను దెబ్బతీసే, రవాణాకు ఇబ్బందులు కలిగించారని పేర్కొన్నారు. దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమపై కేసులు పెడుతున్న పోలీసులు, కాంగ్రెస్ నేతలపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఫ్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడబొల్లి రామ్మోహన్, పడిగెల రాజు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బండి జగన్, అంకారపు రవీందర్, కొయ్యడ రమేశ్, గుండు ప్రేమ్‌కుమార్, కుంటయ్య, రామాగౌడ్, అఫ్రోజ్, నవీన్ రెడ్డి, జక్కుల నాగరాజు, జగత్, కుర్మా రాజయ్య, ముత్యం రెడ్డి, నవీన్ రావు, కిష్ట రెడ్డి, బాలకృష్ణ, పరశురాములు ఉన్నారు.

రిలే నిరాహార దీక్షను విరమింపజేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రఘు

ఎమ్మార్పీఎస్ దీక్ష విరమణ

ఇల్లంతకుంట, మార్చి 16 : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యం ఎదుట నాలుగు రోజులుగా ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కూనబోయిన రఘు నిమ్మరసం అందంచగా, దీక్ష విరమించామని ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ సావనపెల్లి రాకేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాధిగ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. ఎస్సీ వర్గీకరణపై 17న అసెంబ్లీలో బిల్లు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందున ఈ దీక్ష విరమిస్తున్నామన్నారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రాములు, శంకర్, రాజు, దేవదాసు, సురేశ్, ఆనంద్, సంపత్, రాజు, మల్లయ్య ఉన్నారు.

కూల్ డ్రింక్ అనుకొని పురుగుల మందు తాగి వృద్ధురాలి మృతి

ముస్తాబాద్, మార్చి 16 : మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన జెల్ల బాలవ్వ (75) ఇంట్లో ఉన్న కూల్ డ్రింక్ అనుకొని ఇటీవల పురుగుల మందుతాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే సిద్దిపేటలోని ఓ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలవ్వ కుమారుడు 25 రోజుల కితం అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మొన్న కొడుకు నేడు తల్లి మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్లో విషాధం నెలకొంది.

అమ్మో.. గుడ్లగూబ

- ఆరు ఫీడర్లకు నిలిచిన విద్యుత్ సరఫరా
- సెస్ అధికారుల హైరానా

చందుర్తి, మార్చి 16 : మామూలుగా గుడ్లగూబ అంటే ప్రతి ఒక్కరికీ భయమే.. ఇక చీకట్లో గుడ్లగూబ చేసే శబ్దాలు మరింత ఆందోళనకరం. కాగా, గుడ్లగూబ ఎఫెక్ట్‌తో సెస్ యంత్రాంగమే హైరానా పడింది. ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎక్కడేం జరిగిందో తేల్చేందుకు సెస్ సిబ్బంది నానా తండాలు పడ్డారు. అరగంట సేపు విద్యుత్ వైర్ల వెంబడి కుస్తీపడ్డ యంత్రాంగం కారణం తెలిసి నిర్గాంత పోయారు. వివరాల్లోకి వెళ్తే.. మల్లారం 132/33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మల్లారం-వేములవాడ రూరల్, వేములవాడ టౌన్, నిమ్మపల్లి-బావు సాయి పేట, బోయిన్‌పల్లి, మర్రిగడ్డ, రుద్రంగి మండలాల్లోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తరు. కాగా, శనివారం అర్ధరాత్రి 12 గంటలకు కరెంట్ సరఫరా నిలిచిపోయింది. సబ్‌స్టేషన్‌లో సిబ్బంది కారణాలను అన్వేషించగా విఫలమయ్యారు. అనంతరం పీడర్ల వెంట పరీక్షించగా, మూడపెల్లి మర్రిగడ్డ మధ్యలో గుడ్లగూబతో కరెంట్ నిలిచిపోయిందని గుర్తించారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మండలంలోని మర్రి గడ్డ పీడర్‌లో సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం కాగా, మిగతా ఐదు పీటర్లకు సుమారు 45 నిమిషాల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అసలే వేసవికాలం ఆపై ఉబ్బరపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. గుడ్లగూబతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు సిరిసిల్ల ఏఈ శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

పార్లమెంట్ స్థానాలకు ఎసరు పెడుతున్న బీజేపీ

- వర్క్ టూ ఓనర్ పథకానికి నిధులు కేటాయించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సిరిసిల్ల టౌన్, మార్చి 16 : దక్షిణాది పార్లమెంట్ స్థానాలను తగ్గించడానికి బీజేపీ ఉద్దేశ్యపూర్వకంగానే ప్రయత్నిస్తుందని సీపీఎం ఎట్టిపరిస్థితుల్లో ఈ చర్యను ఉపేక్షించబోధని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ఈ మేరకు ఆదివారం సిరిసిల్లలో నిర్వహించిన సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిరిసిల్లలో కార్మికులకు అవసరమైన ఈఎస్ఐ దవాఖాన ఎప్పుడు ఏర్పాటు చేస్తారో కేంద్ర మంత్రి బండి సంజయ్ చెప్పాలన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ప్రజల కష్టాలు ఆయనకు పట్టవన్నారు. ఎంపిగా గెలిచినప్పటి నుంచి సిరిసిల్ల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు జరిగేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఉండవన్నారు. రైతు రుణమాఫీ రూ.10 వేల కోట్లు ఇవ్వలేదని, రైతు భరోసా ఎక్కడా అమలు కావడంలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేఖంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. టెక్స్‌టైల్ పార్కులో మూతబడిని పవర్‌లూం పరిశ్రమలను తక్షణమే తెరిపించాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూములు విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, కార్యవర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ 11 శాతం అమలు చేశాకే గ్రూప్ -2 ఉద్యోగాలివ్వాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీస్ నాయకుల డిమాండ్

ముస్తాబాద్, మార్చి 16 : ఎస్సీ వర్గీకరణ 11 శాతం అ